క్లుప్తంగా

ఆలయం ఎదుట నాటిన జమ్మిచెట్టు



రఘునాథపల్లి: విజయదశమి పండుగ వేళ జమ్మి చెట్టు లేక మండల కేంద్రంలో ప్రజలకు తీరని లోటుగా ఉండేది. స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్ మంగళవారం ప్రత్యేక చొరవ తీసుకొని కంచనపల్లి రోడ్డులో ఉన్న జమ్మిచెట్టును జేసీబీ, ట్రాక్టర్ సాయంతో బస్టాండ్ సమీపంలోని విజయదుర్గాదేవి ఆల యం వద్దకు తరలించారు. ఆలయం ఎదుట పెద్ద గుంత తీసి జేసీబీతో జమ్మిచెట్టును నాట డం పట్ల స్థానికులు సర్పంచ్‌ను అభినందించారు.

పుస్తెమెట్టెలు అందజేత

బచ్చన్నపేట: మండల కేంద్రంలో సునీత-ఉరేష్ దంపతుల కూతురు రమ్య వివాహానికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు జిల్లా సందీప్‌కుమార్ పుస్తె, మెట్టెలను, దుస్తులు ఉప్పల ఫౌండేషన్ ద్వారా అందజేశారు. రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, నాయకులు జిల్లా రాజేశ్వర్, చెంద్రారెడ్డి, వడ్డెపల్లి మల్లారెడ్డి, జావీద్, శ్రీనివాస్, ప్రణయ్ పాల్గొన్నారు.

దుబాయ్‌లో కేటీఆర్‌ను కలిసిన మల్కాపూర్ వాసి



చిల్పూరు: ఇటీవల ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ దుబాయ్ పర్యటనకు వెళ్లారు. మంగళవారం విదేశీ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి వస్తున్న క్ర మంలో ఆబుదాబిలో సాఫ్ట్ వేర్ ఉద్యోగులతో తెలంగాణలో ఐటీ అభివృద్ధి విషయంలో కొద్ది సేపు సమావేశమయ్యారు. ఈ క్రమంలో చి ల్పూరు మండలం మల్కాపూర్ గ్రామ నివాసి సాఫ్ట్ వేర్ ఉద్యోగి గడ్డం యజువేందర్ మంత్రిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

ఆర్థికసాయం



బచ్చన్నపేట: మండలంలోని బండ నాగారంలో ఇటీవల మృతి చెందిన బరాబరి శోభ కుటుంబ సభ్యులకు రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి ఆర్థికసాయం అందజేశారు. మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీనివాస్‌రెడ్డి, రాజనర్సు, చెంద్రారెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు. అలాగే బండనాగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చల్ల సుధాకర్‌రెడ్డి తల్లి చల్ల కమలమ్మ మృతి చెందగా బాధిత కుటుంబస భ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నివాళి

రఘునాథపల్లి: మండలంలోని దాసన్నగూడెంలో శివరాత్రి వెంకటయ్య (64) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి దాసన్నగూడెం చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కూనూర్‌లో..

జఫర్‌గఢ్: కూనూర్ గ్రామానికి చెందిన ఇల్లందుల రాజేందర్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజయ్య పార్టీ బృందంతో కలిసి బాధితకుటుంబాన్ని పరా మర్శించారు. ఎంపీపీ సుదర్శన్, గుజ్జరి రాజు, జైపాల్‌రెడ్డి, అజయ్ ఉన్నారు.

యువకుడి ఆత్మహత్య

జఫర్‌గఢ్ : మతిస్థిమితం కోల్పోయిన యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై మహేందర్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన అన్నెపు శోభ-శ్రీను దంపతుల కుమారుడు మహేష్ (19) కొద్దిరోజులుగా మతిస్థిమితం కోల్పోయి ఇబ్బంది పడుతున్నాడు. గతంలో పలుమార్లు ఆత్మహత్యకు యత్నించాడు. తల్లిదండ్రులు లేని సమయంలో మంగళవారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సంతాపం

దేవరుప్పుల: అకాల మృతి చెందిన చింత చంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం కామారెడ్డిగూడెంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్‌కుమార్ తండ్రి చంద్రయ్య మృతి చెందగా మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. నాయకులు లేగ రామ్మోహన్‌రెడ్డి, సాద రమేష్, భాగాల నవీన్ రెడ్డి, కాసాని సత్తన్న, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల..

చింత చంద్రయ్య కుటుంబాన్ని కామారెడ్డిగూడెం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఒడపెల్లి పుల్లయ్య, నారెడ్డి నర్సిరెడ్డి, మరాఠి స్వామి తదితరులు ఉన్నారు.

జనగామ: ఉపాధ్యాయ దినోత్సవంలో విద్యాభారతి కాన్సెప్ట్ స్కూల్ టీచర్లు, విద్యార్థులు



రఘునాథపల్లి: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శంకర్‌రెడ్డి తదితరులు



లింగాలఘణపురం: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వవిద్యార్థి భాస్కర్



నర్మెట: మోడల్ స్కూల్‌లో సర్వేపల్లి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



ఉపాధ్యాయులు నవ సమాజ నిర్మాతలు

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల్లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం (గురుపూజోత్సవం) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రాధాకృష్ణన్ జీవితం యువతకు ఆదర్శప్రాయమని ఆయన ఆశయాలను ముందుతరాలుకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఉపాధ్యాయులతో నవ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



దేవరుప్పుల: సన్మానం పొందిన బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ ఉపాధ్యాయులు



దేవరుప్పుల: సీతారాంపురంలో .. ఎంపీపీ సావిత్రి



జఫర్‌గఢ్: కూనూర్ పాఠశాలలో..



చిల్పూరు: మల్కాపూర్‌లో..



స్టేషన్‌ఘన్‌పూర్‌లో.. లయన్స్‌క్లబ్ బాధ్యులు



జనగామ రూరల్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



కొడకండ్ల: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..



జనగామ రూరల్: నోట్‌బుక్స్ అందజేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు



జనగామ రూరల్: జిల్లా గ్రంథాలయంలో..



జనగామ రూరల్: మైనార్టీ పాఠశాలలో మాట్లాడుతున్న రిటైర్డ్ ఎంఈఓ భద్రుద్దీన్



పాలకుర్తి టౌన్: గురువుకు పాద పూజ చేస్తున్న కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి



జనగామ రూరల్: హెచ్‌ఎం రమేష్‌ను సన్మానిస్తున్న విద్యార్థులు

కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసే కుట్రలు తగవు



దేవరుప్పుల: అసంఘటిత కార్మికుల హక్కుల సాధన కోసం పాటుపడే ట్రేడ్ యూనియన్లను పాలకవర్గాలు కుట్రలు చేసే దుశ్చర్యలు తగవని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కామారెడ్డిగూడెంలోని అక్షర గార్డెన్‌లో భవన నిర్మాణం, హమాలీ కార్మికుల సంఘం సమావేశానికి సీపీఐ మండల కార్యదర్శి జీడీ ఎల్లయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమావేశంలో హమాలీ సంఘం అధ్యక్షుడు యాకూబ్, రైతు సంఘం జిల్లా నాయకులు బిల్లా తిరుపతి రెడ్డి, భిక్షపతి, గోశాల మల్లేష్, ఎడ్ల సోమనారాయణ, ఎండీ పాల్గొన్నారు.

కారుణ్య మూర్తి మదర్ థెరిసా



చిల్పూరు: పేదల పాలిటి కారుణ్య మూర్తి మదర్ థెరిసా అని సెనెర్జియా గ్రూప్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ జేడీ జాన్ అన్నారు. మండలంలోని పల్లగుట్టలో సెనెర్జియా గ్రూపు ఆధ్వర్యంలో మంగళవారం నోబుల్ శాంతి పురస్కార గ్రహీత, భారత రత్న సెయింట్ మదర్ థెరిసా పండగను పేదల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ మాట్లాడుతూ థెరిసా దేవున్ని ప్రేమించడం అంటే సాటి మనిషికి సాయం చేయడమని చూపించిన మహావ్యక్తి అనికొనియాడారు. అనంతరం పేదలకు పండ్లు, బ్రెడ్, పాలు పంపిణీ చేశారు. గ్రూపు సభ్యులు మహేందర్, జీవకిరణ్, పల్లవి, లలిత, రజిత, ఉమ ఉన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

చిల్పూరు: మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట వద్ద ఉన్న పోచమ్మ ఆలయం ఆవరణలో రూ. 5 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మంగళవారం సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఇప్పటి వరకు పలు అభివృద్ధి పనులకు రూ. కోటి వరకు వెచ్చించినట్లు తెలిపారు. వార్డు సభ్యుడు రాపోలు రమేష్, నారగోని రాజు, చిల్పూరు ఆలయ మాజీ చైర్మన్ మూల నాగరాజు, తొటి సునీల్, గొల్లపల్లి సాంబరాజు, యాట రమేష్, యాట రాజు ఉన్నారు.

సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న ఉపాధ్యాయులు

జనగామ: రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించడాన్ని స్వాగతిస్తూ మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తాలో సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కొప్పుల ఈశ్వర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం సంఘ ఉమ్మడి వరంగల్ జోనల్ ప్రతినిధి పుట్ట చంద్రశేఖర్ మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా రాష్ట్రంలో 567 మంది ఉపాధ్యాయులు కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్నామన్నారు. గతంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 92 మందికి న్యాయం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయం అన్ని వర్గాల వారికి మేలు చేసే విధంగా ఉందన్నారు. నాగేశ్వరి, సునీత, స్వప్న, యాకయ్య పాల్గొన్నారు.

గురువును మించిన దైవం లేదు

స్టేషన్‌ఘన్‌పూర్: గురువు దేవుడితో సమానమని, గురువును మించిన దైవం లేదని వైఎస్సార్‌టీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఊరడి శ్రీనివాస్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వైఎస్సార్‌టీపీ జిల్లా యూత్ విభాగం అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమాజంలో తల్లి, తండ్రి తర్వాత దేవుడితో పోల్చేది గురువునేనని, విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. మధు, వీరన్న, రమేష్, రాజు, ప్రకాష్, రవి పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న శ్రీనివాస్

ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వం

పాలకుర్తి: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి అన్నారు. మంగళవారం మండలంలోని ఈరవెన్నులో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధ్యక్షుడిగా బిర్రు సోమేశ్వర్, ఉపాధ్యక్షుడిగా గోనె అశోక్, ప్రధాన కార్యదర్శిగా పొన్నాల రవిని నియమించామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడిగా అనుముల మల్లారెడ్డి, తిర్మలగిరి సర్పంచ్ బక్క పుల్లయ్య, సీనియర్ నాయకులు కోమురోజు సోమన్న, సింగిరెడ్డి సత్తిరెడ్డి, గాదరి కుమార్, మహేందర్‌రెడ్డి, భాస్కర్, కుమార్, ప్రశాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికైన నూతన కమిటీ

ఆదరిస్తే అభివృద్ధి చేస్తా..



ఆర్థికసాయాన్ని అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

బచ్చన్నపేట: నియోజకవర్గ ప్రజలు ఆదరిస్తే అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్సీ పోచంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులు వాహనాల్లో వెళ్లి ఆయనను కలిసి పూల బొకే అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లిని దత్తత తీసుకున్నానని, ఆ గ్రామంలో పలు అభివృద్ధి పనులను చేపడతానని తెలిపారు. అలాగే మండలంలోని కేసిరెడ్డిపల్లిలో గౌడ కులస్తులకు సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి రూ.1.50 లక్షలను అందించానని తెలిపారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మల్లవరం అరవింద్‌రెడ్డి, గొల్లపల్లి ఆంజనేయులు, మల్లేశం, మేకల రాజు పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని మండలంలోని నాగిరెడ్డిపల్లి, లింగంపల్లి గ్రామానికి చెందిన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎన్నిక

చిల్పూరు: చిన్నపెండ్యాలలో మంగళవారం గొర్రెల పెంపకం దారుల సహకార కురుమ సంఘం నూతన కమిటీని పెద్ద కురుమలు కొన్నె వెంకటయ్య, బెల్లం మహేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుంటి మల్లయ్య, ఉపాధ్యక్షుడిగా దూడల కుమార్, ప్రధాన కార్యదర్శిగా బుల్లే రాజయ్య, కోశాధికారిగా కొన్నె లింగయ్య, కార్యదర్శి దూడల ఐలయ్య, కార్యవర్గ సభ్యులు కొన్నె చిన్న కొంరయ్యలు ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కురుమ సంఘం సభ్యులు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, సర్పంచ్ సమ్మయ్యలతో కలిసి హనుమకొండలోని ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని కలిశారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

లింగాలఘణపురం: పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీపీ చిట్ల జయశ్రీ అన్నారు. మంగళవారం మండలంలోని బండ్లగూడెం రైతు వేదికలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషక మాసం మండల స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ రమాదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పోషకాహారం ప్రాధాన్యతను తల్లులకు వివరించి అందజేయాలని అన్నారు. సీడీపీఓ మాట్లాడుతూ స్థానికంగా లభించే చిరుధాన్యాలపై తల్లులకు అవగాహన కల్పించాలని, తల్లి పాల ప్రాముఖ్యతను వివరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడెం సర్పంచ్ విజయ, సూపర్‌వైజర్లు సావిత్రి, హంసమ్మ, ఏఈఓ స్పందన, మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం

స్టేషన్‌ఘన్‌పూర్: నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో విఫలమయ్యాయని సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యానికి నిరసనగా మండలంలోని ఇప్పగూడెం జీపీ కార్యాలయం వద్ద సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు గట్ల మల్లారెడ్డి, దైద రాములమ్మ, మంద మహేందర్, పిట్టల నాగేష్, పొలాసు కిష్టయ్య, పొగాకు యాదగిరి, కరుణాకర్, సతీష్, రాజు, కుమార్ పాల్గొన్నారు.

కడియంను కలిసిన నాయకులు

చిల్పూరు: మండలంలోని కొండాపూర్ సర్పంచ్ లొడెం రజిత రవీందర్ ఆధ్వర్యంలో గ్రామ నాయకులు మంగళవారం హనుమకొండలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని కలిశారు. గ్రామంలోని బీఎస్పీ నుంచి పలువురు సర్పంచ్ ఆధ్వర్యంలో కడియం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ శ్రీహరి ఇచ్చినట్లు తెలిపారు. పోతన రాజబాబు, కొండ తిరుపతి, కొండ రాజయ్య, శామంతుల శ్రీనివాస్, రాజు, నర్సయ్య, రమేష్, కిష్టయ్య, రమేష్, అనీల్, నరేష్ పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి గుడి బాధ్యులు..

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఇప్పగూడెం శ్రీ మదనాపురి వేణుగోపాలస్వామి గుడిపరిరక్షణ కమిటీ సభ్యులు, భక్తులు మంగళవారం హనుమకొండలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని అతని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన వేణుగోపాలస్వామి గుడి మరమ్మతులు సహకరించాలని కోరారు. ఎండోమెంట్ నుంచి రూ.50 లక్షలు మంజూరు అయ్యాయని, అయితే సీజీఎఫ్ కాంట్రిబ్యూషన్ కింద రూ.10లక్షలు జమచేయాలన్నారన్నారు. ఇందుకు కడియం శ్రీహరి సానుకూలంగా స్పందిస్తూ దేవాదాయ శాఖ అధికారులతో మాట్లాడి త్వరితగతిన అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. అదేవిధంగా 4ఎల్‌ఏ దేవాదుల కెనాల్ సమస్యను ఇప్పగూడెం, అక్కపెల్లిగూడెం గ్రామస్తులు కడియం దృష్టికి తీసుకెళ్లగా రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవతో పనిచేస్తానని హామీ చేశారు. పల్లె రవీందర్, మంద రాజు, ఆకుల నర్సింహరాములు, వట్టె రత్నాకర్‌రెడ్డి, గుర్రం దామోదర్, శ్రీనివాస్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, కత్తుల గట్టు మల్లయ్య, జక్కుల పరశురాములు, రాజు, వెంకటరమణ, సతీష్, అనీల్, ప్రకాష్‌రెడ్డి, మహేష్ ఉన్నారు.



చిల్పూరు: శ్రీహరితో నాయకులు

చినుకు పడితే చిత్తడే

పాలకుర్తి: చినుకు పడితే రోడ్లన్నీ చిత్తడిగా మారుతున్నాయని సీపీఎం నాయకుడు బెల్లి సంపత్ అన్నారు. మంగళవారం మండలంలోని గూడూరులో మట్టిరోడ్లను సీపీఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిన్నపాటి వర్షానికి రోడ్లు బురదమయంగా మారి సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. రోడ్లను బాగుచేయాలని డిమాండ్ చేశారు.

చిల్పూరు 5వ వార్డులో..

చిల్పూరు: మండల కేంద్రంలోని 5వ వార్డులో చినుకు పడితే చిత్తడిగా మారుతుండడంతో వార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వార్డులో ఇదే మెయిన్ రోడ్డు అయినప్పటికి నేటికీ డ్రెయినేజీలు, సీసీ రోడ్లు లేవని వార్డు ప్రజలు వాపోతున్నారు. చినుకు పడితేఎక్కడి నీరు అక్కడే నిలిచి దోమలతో ఇబ్బందులు పడుతున్నామన్నారు.అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



రోడ్డుపై నిలిచిన వర్షపు నీటిని చూపుతున్న నాయకులు



చిల్పూరు: రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు